శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES
ONE WORLD ONE HUMANITY





## మాస్టర్స్ రిపోర్ట్

మాస్టర్ ఫిబ్రవరి 18 శనివారం ఉదయం సుమారు 10.30 నిముషాలకు గాయత్రి నుండి ఆశ్రమానికి వచ్చారు. ఆ సమయానికి సత్సంగం అయినందున అభ్యాసీలు మాస్టర్ గారికి స్వాగతం పలకడానికి దారికిరుపైపులా బారులు తీరి ఉన్నారు.

మాస్టర్ తన ఆఫీస్ గదిలోని CCTV ద్వారా IT వర్క్ షాప్ నిర్వాహక కార్యక్రమాలను చూసారు. సోదరులు కమలేష్ పటేల్, పి. ఆర్. కృష్ణ ల ప్రసంగాలను, అలాసే అందరి ప్రసంగాలను నిశితంగా వింటూ ప్రశ్నలను అడిగారు. రాత్రి భోజనానంతరం, ఆ మరునాడు, సత్సంగం తరువాత కొన్ని డి.వి.డి. లను విడుదల చేయాల్సి ఉందని ఆయనకు చెప్పగా, అందుకు మాస్టర్ "ఆడియో, వీడియో విడుదలకు ఎవరిసైనా చూడవలసింది. ఇప్పటి నుండి నేను కేవలం ప్రాణాహుతి ప్రసారాన్ని మాత్రమే చేస్తానన్నారు. నేను రిలే కోసం ఉపయోగించుకునే టెలిగ్రాఫ్ పోస్ట్ లాంటివాడిని" అని అన్నారు. ఫిబ్రవరి ఆదివారం 19 ఉదయం సత్సంగం నిర్వహించగా, పబ్లికేషన్ విభాగం వారు ఆడియో వీడియోలను విడుదల చేశారు.

### నార్త్ అమెరికన్ సెమినార్

ఫిబ్రవరి 20 సోమవారం నాడు నార్త్ అమెరికా సెమినార్ ప్రారంభమయ్యింది. మాస్టర్ గారు తనకు అస్వస్థతగా ఉన్నప్పటికీ ఉదయం సత్సంగాన్ని నిర్వహించారు. సాయంకాలం USA నుండి వచ్చిన, మిషన్లో కొత్తగా చేరిన అభ్యాసీల బృందం ఒకటి ధ్యానమందిరంలో సమావేశమయ్యారు. మాస్టర్ గారు వారిని కలిసి ఎంతగానో ఆనందించి ఇచ్చిన ప్రేరణాత్మకమైన సందేశం ప్రతీ ఒక్కరి హృదయాలను స్పృశించింది. అమెరికన్ సెమినార్ జరిగిన వారంలో, ప్రిసెప్టర్లుగా ముగ్గురిని తయారు చేసే పనిని మాస్టర్ ప్రతీ రోజూ ఉదయాన చేసేవారు. ఇదంతా ఆయనకు ప్రయాసతో కూడినదైంది. అస్వస్థతతో అలసి ఉన్నప్పటికీ నిరంతరంగా ఆయన పని చేస్తూనే ఉన్నారు.

ఫిబ్రవరి 21 మంగళవారం నాడు మాస్టర్ ధ్యానమందిరంలో నిర్వహిస్తున్న AGM సమావేశానికి హాజరయ్యి "Give your whole Heart" శీర్షిక ఇవ్వబడిన ఒక ప్రభావవంతమైన సందేశాన్ని ఇచ్చారు. దానిలోని కొన్ని అంశాలు ఈ విధంగా ఉన్నాయి:

- సహజమార్గంలో ఏమి సాధించారన్నది కాకుండా, ఎంత ప్రయత్నం చేసారన్నది చూడటం జరుగుతుంది.
- ప్రేమను ఇవ్వడంలో కోల్పోయేదేమీ ఉండదు, కానీ ప్రేమనివ్వడానికే మనం వెనుకాడతూంటాము.
- భౌతికసుఖాల కోసం భగవంతుడు మనకేమీ ఇవ్వలేదు. పంచేంద్రియాల్లో దేన్నీ కూడా సుఖాల కోసం ఉపయోగించకూడదు. పంచేంద్రియాలు ఉన్నది జీవితంలో మనకు కేవలం దారి చూపించడానికి మాత్రమే.
- మీ హృదయం పగులకుండా ఉండేందుకు ఆధ్యాత్మికత దోహదపడుతుంది.

ఫిబ్రవరి బుధవారం 22 వ తేదీన సోదరి కస్తూరి మరణించారనే వార్తను మాస్టర్ అందుకున్నారు. హైదరాబాద్ ఆశ్రమంలో యుక్తవయస్సు గల అభ్యాసీ ఒకరు పడిపోయి చనిపోయారనే వార్తని కూడా విన్న మాస్టర్ చాలా బాధపడ్డారు.

సెమినార్ జరిగిన వారంలో ఒక రోజు రాత్రి నిద్రకు ఉపక్రమిస్తూ మాస్టర్, "నాకు ఈ రాత్రి శివరాత్రిలా ఉన్నట్లుగా ఉంది" అని వ్యాఖ్యానించారు. ఆ రాత్రి తాను నిద్ర పోలేనని దానికర్థం. మరునాడు మాస్టర్ గారి డాక్టర్ కూడా మాస్టర్ రాత్రంతా నిద్ర పోలేదని చెప్పారు. యథాప్రకారంగా అభ్యాసీల ప్రవాహం మాస్టర్ గారిని కలవాలని కోరుకుంటుండగా, ఆయన తనకు వీలైనప్పుడల్లా వారిని కలవడానికి ప్రయత్నం చేశారు.

మార్చ్ 1 గురువారం నాడు బ్రేక్ఫాస్ట్ తరవాత ఆర్థర్ కోశ్లర్ రచించిన కొన్ని పుస్తకాలను సూచిస్తూ ఇలా అన్నారు :

- మీరు పొందిన శిక్షణ ప్రకారమే మీరు వస్తువులను గమనిస్తూ ఉంటారు. ఆలోచనను దాటి అతీతంగా వెళ్ళాలంటే విజ్ఞానం, కళల్లాంటివి తెలుసుకోవాలి. అన్నీటినీ తెలుసుకోవలసిన అవసరం లేదు, కాని వాటి స్థానం ఏమిటో అర్థమవుతుంది.



- విషాదాల వల్ల మనిషిలో నుండి శ్రేష్ఠమైనది వెలికి తీయబడుతుంది, ఎందుకంటే కష్టాలు ఆ పని చేస్తాయి. హాస్యం దానికి భిన్నంగా మనిషిలోని అధమత్వాన్ని బయట పెడుతుంది.
- మంచి అనేది అస్సల్లేకుండా అంతా చెడే అన్నట్టుగా ఏ విషయం ఉండదు. అలాగే దీనిఇ వ్యతిరేకంగా కూడా ఉండదు. ఒకటి ఉందంటే రెండవది కూడా తప్పక ఉండి తీరుతుంద .

మార్చ్, శనివారం 3 వ తేదీన మాస్టర్ బోస్టన్ నుండి వచ్చిన యువకుడిని ప్రిసెప్టర్ గా తయారు చేస్తూ అతనితో ఇలా అన్నారు, "నిన్ను ప్రిసెప్టర్ గా తయారు చేసే ముందుగా నిన్ను నేను హెచ్చరించతలచాను. నీలో ఉండే అత్యుత్సాహంతో సహజమార్గంలోకి ఎవ్వరినీ కూడా అవివేకంగా ఇష్టం వచ్చినట్లు తీసుకు రాకూడదు. ఉదాహరణకు డ్రగ్స్ కు అలవాటు పడినవారికి సిట్టింగ్ లతో అతనికి సహాయపడతానని నువ్వు హాంఇ ఇవ్వకూడదు. సానుభూతితో ఉండవలసినది నువ్వు కాదు (బాబూజీ మహరాజ్ ఫొటోను చూపుతూ); ఆయన".

## ఇరానియన్ సెమినార్

మార్చ్, సోమవారం 5 వ తేదీన ఇరానియన్ సెమినార్ ప్రారంభమవ్వగా, 6 వ తేదీన డార్మ్ Aలో మాస్టర్ సత్సంగాన్ని నిర్వహించారు. సిట్టింగ్ తరవాత అస్వస్థత కారణంగా తాను ప్రసంగించలేకపోతున్నానని అన్నారు. తరవాత, కొందరు ఇరానియన్ అభ్యాసీలు మాస్టర్ గారికి బహుమతులు ఇస్తుండగా ఆయన ప్రేమతో స్పందించడం చూసి అక్కడ ఉన్నవారికి వెంటనే మాస్టర్ తన ఉద్దేశ్యాన్ని మార్చుకుని ఇప్పుడు ప్రసంగిస్తారు అని అనిపించింది. చాలా మంది కన్నీటితో స్పందించారు. మాస్టర్ గారి స్వరం కూడా ఎంతో సౌమ్యంగా ఉండి ప్రత్యేకమైనదేదో ప్రసారం చేస్తుంది అన్నట్లుగా ఆ స్వరం ఉజీద. "అనారోగ్యం కారణంగా నేను మాట్లాడతలచుకోలేదు, కానీ తీవ్రమైన మీ ప్రేమ నన్ను మాట్లాడేటట్లు చేసింది." అని అన్నారు. ఆ గదిలో ఉన్నవారందరూ ఆ మాటలకు కంట తడితో ఏడవసాగారు. "ఇలా ఎవరైనా ఏడుస్తున్నారు అంటే వారి హృదయం సౌమ్యతను పొందుతోందని దాని అర్థం. ఆ సమయంలో వేరొకరు వారి వద్దకు వెళ్ళి ఏడవ వద్దు అని అనకూడదు, లేదా ఇలాంటి పదాలతో వారిని ఓదార్చడానికి ప్రయత్నించకూడదు." అని మాస్టర్ అన్నారు. సహజమార్గ సాధన మొత్తం ఫలితం హృదయం సౌమ్యంగా మారడంలో కనిపిస్తుంది. సాధన మొదలు పెట్టిన మొదటి సంవత్సరాలలో అది కన్నీటిని రప్పిస్తుంది ఆ తరవాత కాలంలో కన్నీరు లేకుండగానే హృదయం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది; ఇది ఇలానే కొనసాగాలి అని అన్నారు. ఈ సమావేశం పూర్తి అయిన తరవాత మాస్టర్ గాయత్రికి బయలు దేరారు. మార్చ్ 9న ఇరాన్ అభ్యాసీలను రాత్రి భోజనానికి గాయత్రికి ఆహ్వానించారు.

మార్చ్ 10, శనివారం నాడు మాస్టర్ ఉదయం దాదాపు 8:45 కు ఆశ్రమానికి వచ్చారు. డార్మ్ Aలో ఇరానియన్లకు సత్సంగాన్ని నిర్వహించి, "నిజానికి నేను ప్రసంగిద్దామని వచ్చాను కానీ ఇక్కడ ఉన్న ఈ ఇరానియన్ స్త్రీ ధ్యానాన్ని ప్రారంభించాలని అనుకుంటోంది, అందుకే మీ అందరకూ సిట్టింగ్ ఇచ్చాను. మనం ముందుగా ప్రణాళికలు వేసినా అవి ఎలా మారతాయో చూశారా. పాశ్చాత్యులు లా మనం అతిగా ప్రణాళికలు సిద్ధం చేసుకోరాదు. కాని ప్రవాహానికి తగ్గట్లుగా వెళ్ళడానికి మనం ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి." ఆ తరవాత నది గురించి మాట్లాడుతూ నీరు తన మార్గాన్ని వెతుక్కుంటూ ప్రవహిస్తుంది. మన జీవితం కూడా అటువంటిదే. ఈ ఆదర్శాల పట్ల మనకున్న అభిప్రాయబేధాలు తొలగించుకుని, అత్యున్నతమైన ప్రేమ, విశ్వాసం, మొదలైన భావనలతో జీవితాన్ని ప్రారంభించి, క్రింది స్థాయిలోని ప్రతీ ఒక్కరికీ అవి అందే రీతిగా ముందుకు సాగాలి.

ఆ సాయంకాలం కేరళ జోనల్ ఆశ్రమానికి సంబందించిన ఒక వీడియోను చూస్తూ ఆ క్షణంలో ఆశ్రమం ప్రారంభోత్సవం జరిగినదని అభ్యాసీలు ఇకపై అక్కడి సేవలను వినియోగించుకోవలసినదని అన్నారు.

## ముక్తి

మార్చ్ 11 ఆదివారం ఉదయం సత్సంగం తరవాత తన బెడ్ రూమ్ లో మాట్లాడుతూ మాస్టర్ ఇలా అన్నారు. పిల్లలకు ప్రతీ అనుభవం కొత్తగా ఉండి అది అద్భుతంతో నిండి ఉంటుందని అన్నారు. "చాలా సంవత్సరాలు వృధా చేసిన తరవాత, నేనిప్పుడు నాలా నేను ఉండడాన్ని నేర్చుకుంటున్నాను." అని అంటూ ఇంకా ఇలా అన్నారు. "నిజమే, నేనిది హాస్యానికి అనడం లేదు. ఆధ్యాత్మికత నేను నాలా ఎలా ఉండాలో అనేది నేర్పింది. నేను నేనుగా, నాతో ఉండనంత కాలం ప్రగతిని సాధించలేనని ఆధ్యాత్మికత నాకు బోధించింది". ఆ తరవాత ముక్తి వైపుగా అంశం మరలి మాస్టర్ తానే విధంగా అభ్యాసీల నుండి, మిషన్ నుండి, తన ఆధ్యాత్మిక వారసుని నుండి ఎలా ముక్తిని పొందినది మాట్లాడుతూ, "నా అభ్యాసీల పట్ల నాకు బాధ్యత ఉన్నదని నేను బావిస్తాను. అందుకే నేను తరచూ నా అభ్యాసీల కోసం 'నన్ను వాడుకోండి, వదించండ' అని ఉపమానంగా చెపుతుంటాను. కానీ ఒక స్థాయిలో నా గురుదేవులకు నేను చేసిన పని ద్వారా నేనెలా తయారయ్యానో చూపడం నా బాధ్యత కానీ నేనేం తయారుచేశాను అనేది కాదు అని తెలుసుకుని నా అభ్యాసీల నుండి నేను ముక్తిని పొందాను. ఆ తరవాత నన్ను కలవర పెట్టే సమస్య నా ఆధ్యాత్మిక ప్రతినిధి విషయమై, నా తరవాత ఏం జరుగుతుంది అనే సమస్య? చివరకు ఒక రోజున నేను దాన్ని సాధించాను, అతడికి అప్పగించాను. అతడు ప్రతినిధిగా ఆ బాధ్యతను స్వీకరించాల్సి ఉంది. అది అతడి సమస్య. నేను దాన్నుండి కూడా ముక్తిని పొందాను" అని తెలిపారు.

మార్చ్ శనివారం 17 న మాస్టర్ ఉదయం బ్రేక్ఫాస్ట్ తరవాత చిత్తూర్ నుండి వచ్చిన 500 మంది అభ్యాసీలను కలవడానికి డార్మ్ Aకి వెళ్ళారు. ఆదివారం 18న మాస్టర్ సత్సంగాన్ని నిర్వహించి విల్లుపురం నుండి వచ్చిన అభ్యాసీ బృందాన్ని కలిసారు. కొంత స్థలం ఆశ్రమానికి, మిగిలినది అభ్యాసీల గృహసముదాయానికి వీలుగా ఏడు ఎకరాల స్థలాన్ని కొనడానికి వాళ్ళు నిశ్చయించుకున్నారు. మాస్టర్ 'స్టార్ వార్స్' సినిమాను చూస్తూ ఆ సినిమాలో యోడాలలో ఒకరి సంభాషణలో "భయం అంధకారం దిశకు దారి తీస్తుందని అదెలాగంటే, భయం ఆగ్రహానికి, ఆగ్రహం ద్వేషానికి, ద్వేషం బాధలకు దారి తీసి చివరకు అది అంధకారానికి తీసుకువెళుతుంది" అన్న ఈ మాటలు తనకు బాగా నచ్చుతాయని అన్నారు. ఆ సాయంకాలం గుజరాత్ నుండి వచ్చిన అభ్యాసీల సమూహం ఒకటి కాటేజ్ కు చేరారు. మాస్టర్ శ్వాసపై తాను చేసే వ్యాయామాన్ని ప్రక్కన పెట్టి వారికి సిట్టింగ్ ఇవ్వడానికి వచ్చి ఎంతో సహనంతో అందరినీ కలుసుకుంటూ వారి వారి అభ్యర్థనలకు స్పందించారు.

మార్చ్ బుధవారం 21 నాడు మామిడితోటలో ఒక ప్రక్కగా ఉన్న మామిడి మొక్కను మరో వైపుకు మార్చవలసినదిగా మాస్టర్

ఆదేశించారు. మొక్క దెబ్బ తినకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకున్నదీ లేనిదీ ఆయనే స్వయంగా పర్యవేక్షించారు. మార్చ్ 25 న ఒమేగా స్కూల్ లో ఈ సంవత్సరం ఉత్తీర్ణులై వెళిపోతున్న చీఎఎ విధ్యార్ధులు సుమారు 100 మందిని మాస్టర్ కలిసారు. వారితో మాట్లాడి, వారితో కలసి స్నాక్స్ స్వీకరించి, అందరితో కలసి గ్రూప్ ఫొటో తీయించుకున్నారు. మరునాడు మాస్టర్ గాయత్రికి వెళ్లి ఆ వారమంతా అక్కడ గడిపి శనివారం ఆశ్రమానికి తిరిగి వచ్చారు.

అనేది సరి కాదు అంటూ ఈ మాటలను స్పష్టపరిచారు. ఒక్క సిట్టింగ్ తరవాత  అటువంటి బాహ్యంగా కనిపించే మార్పు తో పూర్తి భిన్నంగా కనిపించి న వ్యక్తిని తాను చూసానని మాస్టర్  తెలిపారు.

## "స్మరణ మాస్టర్ ను ఆకర్షిస్తుంది"

ఏప్రిల్ 2 సోమవారం నాడు కాన్పూర్ నుండి వచ్చిన సుమారు 650 అభ్యాసీలకు వారమంతా నిర్వహించనున్న సెమినార్ ప్రారంభమయ్యింది.





మాస్టర్ డార్మ్ Aకు వెళ్లి సత్సంగాన్ని నిర్వహించారు. మాస్టర్ గారిని కొందరు ఇరానియన్ అభ్యాసీలు కలుసుకున్నారు. ఒక అభ్యాసి మాస్టర్ గారిని "మేము ఒకసారి వెనుతిరిగి వెళ్ళిన తరవాత, మాస్టర్ గారి దృష్టి మా వైపుగా ఎలా కొనసాగించాలి" అని ఆడగగా అందుకు సమాధానంగా గులాబీ ఎలా ఆకర్షిస్తుంది – తన అందంతో, సువాసనతో; తల్లిని బిడ్డ ఎలా ఆకర్షిస్తుంది –ప్రేమతో; మాస్టర్ ను అభ్యాసీ ఎలా ఆకర్షిస్తాడు – ఆమె లేదా అతడు తన ఆధ్యాత్మిక స్ధితి తో" అని మాస్టర్ జవాబిచ్చారు. మాస్టర్ మనతో ఎల్లప్పుడూ ఉండేలా మన ఆధ్యాత్మిక స్ధితి ఉండాలని అన్నారు. అందుకు ధ్యానాన్ని సక్రమంగా చేస్తూ నిరంతరస్మరణ ధ్యానం కన్నా ఉన్నతమైనదని తెలుసుకుని సాధనను కొనసాగించాలని తెలిపారు. నిరంతరస్మరణ తరవాత స్ధాయి ఏమిటి అని ఒక అభ్యాసీ అడిగిన ప్రశ్నకు మాస్టర్ "నీవా స్ధితికి వచ్చినప్పుడు నీకు తెలుపుతాను" అని సమాధానమిచ్చారు.

మరో సంధర్బంలో ఒక అభ్యాసీ సోదరి సంగీతం తన వృత్తి అని కానీ ఈ మధ్య కాలంలో మాస్టర్ తన హృదయాన్ని ఆక్రమించినందున తాను సంగీతంలో తన హృదయాన్ని ఉంచలేకపోతున్నానని, తన వృత్తిని మార్చమని అంటారా అని అడిగింది. "అవసరం లేదు, దానికి బదులుగా నీవు నీలోని మాస్టర్ ఆ వేణువును వాయిస్తున్నారనే భావనతో, వేణువాదనను కొనసాగించాలి" అని అన్నారు.

## "ప్రతీ సత్సంగం వ్యక్తిగత సిట్టింగ్ లా ఉండాలి"



ఏప్రిల్ ఆదివారం 1 వ తేదీన మాస్టర్ గారు ఇచ్చిన సత్సంగము నిగూఢంగా ఉండి ధ్యానంలో లీనమయినట్లుగా అందరూ అనుభూతి చెందారు. మాస్టర్ ధ్యానమందిరం నుండి బయటకు వచ్చి గోల్ఫ్ కార్ట్లో కూర్చున్న తరవాత మైక్రో ఫోన్ తెమ్మని ఆదేశించారు. పొడవాటి కార్డ్ ఉన్న ఆ మైక్రో ఫోన్లో మాట్లాడుతూ "The art of giving group sittings" అంటూ సంక్షిప్తమైన ఒక సందేశాన్ని ఇచ్చారు. ప్రతీ అభ్యాసీ వ్యక్తిగత సిట్టింగ్ తీసుకుంటున్నట్లుగా అనుభూతి చెందే విధంగా ప్రిసెప్టర్లు సత్సంగం నిర్వహించడాన్ని నేర్చుకోవాలని, సత్సంగ్ ఇచ్చే సమయంలో తనకు ఈ ఆలోచన కలిగినదని అన్నారు. సోదరులు కమలేష్ పటేల్ ఈ విధంగా ఇవ్వగలరని ఇక నుండి ప్రతీ ఆదివారం సత్సంగాన్ని కమలేష్ పటేల్ నిర్వహిస్తారని అన్నారు. "నేను కూడా ఇక్కడే ఉంటాను. కొన్నిసార్లు నేను కూడా సిట్టింగ్లు ఇస్తాను కానీ అది ఆదివారమే అయ్యి ఉండనక్కరలేదు, వారంలో ఏ రోజైనా కావచ్చును. కాబట్టి అందుకు మీరు సిద్దంగా ఉండాలి!" మాస్టర్ ఈ మాటలను మరలా స్వచ్ఛమైన తమిళంలో చెప్పి అక్కడ నుండి వెళ్ళిపోయారు.

సంభాషణల నడుమ ఒక సోదరి ధ్యానం చేసేవారిలో వారి అంతరంగ సౌందర్యం బాహ్యంగా వ్యక్తమవ్వడాన్ని  గురించి ప్రస్తావించగా మాస్టర్, వారి అంతరంగంలోని దివ్యత్వం ధ్యానంతో బయల్పడి వెలుగుని చూపుతుంది కాని ధ్యానం చేసే వ్యక్తి మరింత అందంగా మారతాడు


ఏప్రెల్ 6 శుక్రవారం సోదరులు కృష్ణ ప్రసంగిస్తుండగా మాస్టర్ తన కాటేజ్ నుండి CCTV ద్వారా విన్నారు. ఆ ప్రసంగం అయిన తరవాత డార్మ్  Aకు వెళ్ళి సిట్టింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. వెంటనే సెంటర్ ఇన్ చార్జ్ తో తన పని పూర్తి అవ్వలేదని మరునాడు తాను మరో సిట్టింగ్ ఇవ్వతలచానని సూచి ంలారు. ఏప్రిల్ 7వ తేదీన మాస్టర్ హిందిలో ప్రసంగించి సిట్టింగ్ ఇచ్చారు. తాను కాన్పూర్ వెళ్లినట్లయితే రెండు మూడు రోజులు మాత్రమే కలుసుకోగలిగేవాడినని ఇక్కడైతే వారమంతటా మిమ్మల్ని కలుసుకోగలుగుతున్నానని అన్నారు. చాలా మంది అభ్యాసీలు తమలో సంపూర్ణమైన మార్పును అనుభూతి చెంద ఆ వారంలో తాము పాల్గొన్న మొదటి సిట్టింగ్ కు ఆఖరి సిట్టింగ్ కు గల తేడాను గ్రహించగలిగారు .



## మాస్టర్ పట్ల సునిశితత్వాన్ని పెంచుకోవడం

మాస్టర్ ఈ మధ్య కాలంలో తన భౌతిక అసన్నిధి నుండి ఆధ్యాత్మిక సాన్నిధ్యాన్ని అభ్యాసీలు అనుభూతి చెంది, తన ఆరోగ్య కారణాల దృష్ట్యా వ్యక్తిగతంగా కలవాలనే వారి వారి తపనలను కూడా సంతృప్తి పరచడానికి ప్రంయత్నిస్తూ రెండింటినీ అభ్యాసీలు సమతుల్యపరచుకోవాలనే మాస్టర్ గారి తీవ్రతరమైన ఆలోచన మనకందరకూ స్పష్టంగా కనిపిస్తోంది. అందుకు నియమించిన అభ్యాసీ వాలంటిర్లు వ్యక్తిగతంగా అభ్యాసీల కోరికలను, అలానే బృందాలుగా వచ్చిన అభ్యాసీల అభీష్టాలను మాస్టర్ గారికి తెలుపుతూ ఆయనను కలుసుకోడానికి తగిన ఏర్పాట్లు చేస్తూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారనే చెప్పాలి. అవసరంలోని వాస్తవికత ను బట్టి మాస్టర్ గారిని కలవడం ఉంటుంది. మిగతావారి విషయంలో తన ఆరోగ్యం పై, తన మనస్సు పై వత్తిడిని తేవద్దని మాస్టర్ అభ్యాసీలను కోరుతున్నారు. ఆయనపై మనకు గల ప్రేమ వారికి ఆందోళన కలిగించే అనుమతి కారకంగా గా ఉండకూడదని మనం తెలుసుకోవాలి.

ఏప్రిల్ 8 ఆదివారం మాస్టర్ సోదరులు కమలేష్ పటేల్ సత్సంగాన్ని నిర్వహిస్తారని ప్రకటించిన తరవాత వచ్చిన మొదటి ఆదివారం. ఆ రోజు సాయంకాలం మాస్టర్ అక్కడకు వచ్చిన కొందరు అభ్యాసీలతో ముచ్చటిస్తూ వారందరకీ సత్సంగాన్ని నిర్వహించతలచారు. సహజమార్గ సాధనను చేపట్టతలచిన 5, 6 మంది 17–18 సంవత్సరాల వయస్సుగల అభ్యాసీలు కూడా వారిలో ఉన్నారు. అందుకు వారు మాస్టర్ గారి అనుమతిని కోరగా సిట్టింగ్ లోనికి మాస్టర్ వారికి అనుమతినిచ్చారు.



## పూజ్య బాబూజీ మహారాజ్ వార్షిక జన్మదినోత్సవాలు

పూజ్య బాబుజీ మహారాజ్ జన్మదినోత్సవాలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్రాల్లోనూ ఎంతో భక్తితోనూ, పవిత్ర భావనలతోనూ, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మాస్టరు గారి ఆదేశాల ప్రకారం, అన్ని కేంద్రాల్లోనూ, అన్ని ఆశ్రమాల్లోనూ ఈ ఉత్సవాలను జరుపుకున్నారు. అభ్యాసీలు ఎంతో ఆతృతతోనూ, ఆరాటంతోనూ ఈ శుభసందర్భంగా సమావేశమయ్యారు. ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరగటానికి అభ్యాసులందరూ ప్రణాళికలు వేయడంలోనూ వాటిని అమలు పరచడంలోనూ చాలా ఉత్సాహాన్ని కనబరచారు.

మాస్టరు ఈ సందర్భంగా సత్సంగ్ నిర్వహించి ప్రసంగించారు కూడా. ఇటువంటి సందర్భాల్లో ఆ మహనీయుల స్మరణలో ఈ ఉత్సవాలను జరుపుకోవలసిన అవసరాన్ని గురించి మాట్లాడారు. స్మరణ మనలను గతంలోకి తీసుకుపెళ్ళకూడదు, కాని వాళ్ళు ఈరోజున మనతోనే ఉన్నారన్నట్లుగా వారి స్మరణలో ఉండాలన్నారు. బాబుజీని సూచిస్తూ, వారి జీవితాన్ని, వారు జీవించిన విధానాన్ని, వారి సంశ్లేషత్వాన్ని స్మరించుకోవాలన్నారు.

మాస్టరు "విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వర్ల్డ్" నాల్గవ సంపుటిని విడుదల చేసారు. ఆ తరువాత "విస్పర్స్" అన్న పేరుతో, ఆ పుస్తకాల్లోని ఎంపిక చేసి చదివిన కొన్ని సందేశాలను, ఆడియో ఎమ్.పి. 3 సి.డీ, ని మాస్టరు విడుదల చేయడం జరిగింది.

వివిధ కేంద్రాల్లో జరిగిన ఉత్సవాల అనుభూతిని కలిగించే ప్రయత్నంలో చేసిన ఫోటోల సంకలనం ఇందులో పొందుపరచడమైనది.


భిల్వారా


భిల్వారా


భిల్వారా



ఆలీగఢ


ఆలీగఢ


డెహ్రాడూన్


డెహ్రాడూన్


డెహ్రాడూన్


శ్రీ గంగానగర్


బికనీ


మదురై


మదురై


మదురై


మదురై


మదురై


మదురై



మదురై


మదురై


మదురై


కాన్‌పూర్


వారణాశి


పయన్నూర్


నోయిడా

## సోదరభావాన్ని బలోపేతం చేయడం కోసం యాత్ర

వారణాశి, ఉత్తర ప్రదేశ్



వారణాశి, వింధ్య పర్వతశ్రేణిలో, ఉత్తర్ ప్రదేశ్ లోని సోన్‌భద్ర జిల్లాలో ఉన్నది. మార్చి 23 న ముప్పై మంది అభ్యాసులు వారణాశి కేంద్రం నుండీ బస్సులో మాస్టరు గారి సందేశంతో చుట్టూ ప్రక్కల కేంద్రాలను సందర్శించారు. ఈ అభ్యాసుల సమూహాన్ని ప్రిఫెక్టు సోదరులు రవి జైన్, ఆర్. కె, మాలవ్య స్వాగతించారు. వారందరూ ఆదలహాట్, రాబర్ట్స్‌గంజ్, రేణుకూట్, శక్తినగర్, దుధి, కేంద్రాలకు వెళ్ళినప్పుడు స్థానిక అభ్యాసులు, చుట్టుప్రక్కల కేంద్రాల అభ్యాసులు కూడా స్వాగతం పలికారు. ఆదలహాట్, రిహాండ్ నగర్ కేంద్రాల్లో హోమ్ గాదరింగులు నిర్వహించడం జరిగింది. రాబర్ట్స్‌గంజ్, శక్తినగర్, దుధి లలో సత్సంగాలు నిర్వహించారు. ఈ రెండు గంతల ప్రయాణంలో ప్రతీ అభ్యాసి మాస్టరు తమతో ప్రయాణిస్తున్నట్లుగా అనుభూతి చెందారు. అభ్యాసుల హృదయాల్లో వారి ప్రేమ సాన్నిధ్యం స్పష్టంగా అనుభూతి చెందటం జరిగింది. వివిధ కేంద్రాల్లో అభ్యాసులు వ్యక్తపరచిన ప్రేమాభిమానాలు అద్భుతంగానూ, మరువలేనివిధంగానూ ఉన్నాయి.

## యువతకు కార్యక్రమాలు

### అహమ్మదాబాదు, గుజరాత్

ఫిబ్రవరి 25-26 తేదీల్లో అహమ్మదాబాదులో "యువావస్థ – వాగ్దానానికి, ప్రయత్నానికి తగిన తరుణం" అన్నదాన్ని కేంద్ర విషయంగా పెట్టుకున్నారు. పాల్గొన్నవారు చిన్న చిన్న సమూహాలుగా ఏర్పరచిన తరువాత అందరికీ ఆశ్రమంలో వివిధ పనులను కేటాయించడం జరిగింది. దీని తరువాత వాళ్ళు ఒక ఆట ఆడటం జరిగింది, దానిలో గెలవడం గాక ఆనందించడమే లక్ష్యంగా పెట్టుకోటం జరిగింది. పూణె కేంద్రం యొక్క అభ్యాసుల వీడియో ప్రెజంటేషన్ ద్వారా మిషన్ యొక్క వివిధ కార్యకలాపాల్లో యువత ఏ విధంగా పాల్గొనవచ్చు అన్నది పంచుకోడం జరిగింది. ఆదివారం సత్సంగం తరువాత వాళ్ళకు మాస్టరు సందేశాలను ఇచ్చి, చదవమని, ఆ తరువాత ఆత్మావలోకనం చేసుకోమని చెప్పడం జరిగింది. దాని తరువాత మాస్టరుగారి వీడియో క్లిప్ చూపించి దానిలోని ఆధ్యాత్మిక అర్థాన్ని తెలుసుకోమనడం జరిగింది. సూరత్ అభ్యాసులు లాలాజీ జీవితం పై ఒక స్కిట్‌ను ప్రదర్శించారు. బయట ప్రజల ముందు ఏ విధంగా సహజ మార్గం గురించి చెప్పాలన్నదానిపై కొన్ని ఉపయోగకరమైన ఆలోచనలను పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం తరువాత యువతలో గట్టి అనుబంధమ్ ఏర్పడినట్లనిపించింది.


### భిల్వారా, రాజస్థాన్

ఫిబ్రవరి 26న "ప్రేమ" అనే విషయం పై ఏడుగురు అభ్యాసులు యువ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాళ్ళు తమ అభిప్రాయాలని వెలిబుచ్చుతూ, మిషన్ గ్రంథాల నుమ్డి కొన్ని అంశాలను చర్చించుకున్నారు. మార్చి 25 న సత్సంగం తరువాత, సుమారు తొమ్మిది మంది అభ్యాసులు యువతలో సహజ మార్గం గురించిన చైతన్యాన్ని ఏ విధంగా తీసుకురావాలో, మిషన్ కార్యకలాపాల్లో ఏ విధంగా పాల్గొనేలా చేయాలో అన్న విశయాలను చర్చించారు. ప్రతీ వారం సత్సంగం తరువాత స్కిట్ వేయడానికి సూచనలను తీసుకోవడం, సోదరభావం పెరిగేందుకు వేసవి సెలవుల్లో పిక్నిక్కులకు వెళ్ళడానికి సూచనల్ను అందుకోవడం జరిగింది.

## నూతన ప్రచురణలు





"ప్రేమ మరణము" తమిళ అనువాదం పునర్ముద్రణ




"ప్రేమ మరణము"
తమిళ అనువాదం పునర్ముద్రణ




హార్ట్‌స్పీక్ 2010
డివిడి




బాబూజీ ఇన్ షాజహాన్‌పూర్
1971–1975
ఎమ్.పి. 3




హార్ట్‌స్పీక్ 2009

హార్ట్‌స్పీక్ శ్రేణిలో మరో క్రొత్త పుస్తకం. దీనిలో మాస్టరుగారు భారత దేశంలో 2009 లో ఇచ్చిన ప్రసంగాలు, ముఖాముఖి సంభాషనలు చోటుచేసుకున్నాయి.




విస్పర్స్ (ఎంపిక చేసిన సందేశాలు)
ఎమ్.పి. 3




హార్ట్‌స్పీక్ 2008
ఎమ్.పి. 3

## ఆశ్రమాల అభివృద్ధి





### జైపూర్, ఆంధ్రప్రదేశ్

25 మార్చి ఆదివారం నాడు ఆదిలాబాద్ జిల్లాలోని జైపూర్ లోని ధ్యానమందిరాన్ని మాస్టర్‌గారు చెన్నై నుండి ప్రారంభించారు. పది ఎకరాలలో గల ఆశ్రమ ప్రాంగణానంతటిని పై చిత్రీకరించిన వీడియోని చూసిన తరవాత ఆశ్రమాన్ని ప్రారంభిస్తున్నట్లుగా ప్రకటించారు. ఆ తరవాత 200 మందికి పైగా అభ్యాసీలు నిశ్శబ్దముగా ధ్యానమందిరములోకి ప్రవేశించి సత్సంగ్‌లో కూర్చున్నారు. ఈ హాల్లో 1500 మంది అభ్యాసీలు కూర్చోవడానికి సదుపాయము వుంది. బొగ్గు గని ప్రాంతానికి చెందిన సెంటర్లు గోదావరిఖని, మంచిర్యాల్, శ్రీరాంపుర్, మందమర్రి, బెల్లంపల్లి మరియు గోలేటి సెంటర్ల వారు ఇకపై ఈ ఆశ్రమాన్ని తమ సేవలకు ఉపయోగించుకోవచ్చును.

### బర్గూర్, తమిళనాడు

తమిళనాడులోని కృష్ణగిరి వద్ద బర్గూర్ ధ్యానమందిరాన్ని సో॥ ౧.ప్రకాష్ (జిఎల, ఖుంఓఎఒఔంఆజ, ఔకఖీఘుఉ) 50 మంది అభ్యాసీల సమక్షములో మార్చి 3న ప్రారంభించారు. తరువాత సత్సంగ్ నిర్వహించి, అభ్యాసీలలో సౌశీల్యత మరియు వారి సంఖ్య పెరుగుదలలను మెరుగుపరచడంపై చర్చ జరిగినది.

### చిఖ్లి, మహారాష్ట్ర

2005 లో చిఖ్లిలో ఆశ్రమ స్థలాన్ని కొని, దానిలో నిర్మించిన ధ్యానమందిరము, మాస్టర్‌గారి కాటేజ్ మరియు వంటశాలలు, మాస్టర్‌గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికై వారి రాకకు ఇన్నాళ్ళ నుండి వేచియున్నాయి. మాస్టర్‌గారి ప్రయాణాలపై ఉన్న ఆంక్షల వల్ల, 12 మంది అభ్యాసీల బృందం ఆయనను కలిసి ఆశ్రమం వీడియోని ఆయనకు చూపించారు. మాస్టర్‌గారు 27 ఫిబ్రవరిన ఆశ్రమాన్ని ప్రారంబిస్తున్నట్లుగా ప్రకటించారు. 29 ఫిబ్రవరి సాయంత్రం అందరిని ఆశ్చర్యపరుస్తూ మాస్టర్‌గారు చిఖ్లి అభ్యాసీలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలిసి, అందరితో స్థానిక భాషలో మాట్లాడి సోదరులు నివృత్తిని సత్సంగ్ నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమములో చిఖ్లి, బుల్ధానా, ఖామాగావ్, ఖిన్వాలా మరియు డ్యుల్గావ్ గూబే నుండి వంద మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

### దామన్

అక్టోబర్ 2008 వరకు, దామన్‌లోని అభ్యాసీలు ఆదివారం సత్సంగానికి వాపి సెంటర్‌కు వెళ్ళేవారు. నవంబర్ 2008 లో మాస్టర్ సో॥ శైలేంద్రను ప్రిసెప్టర్‌గా నియమించిన నాటి నుండి సో॥ ఓ.౧ పాండే ఇంటిలో సుమారు 20 మంది తో సత్సంగ్ నిర్వహిస్తున్నారు. అభ్యాసీల సంఖ్య 35 కి చేరడముతో సో॥ పాండే తమ ఇంటి మొదటి అంతస్థులో ధ్యానమందిర నిర్మాణానికి పూనుకున్నారు. మార్చి 2012 లో 1600 చ.అ.హాలు నిర్మాణము పూర్తయినది. అభ్యాసీలు ఫ్యాన్లు, కుర్చీలు, టేబుల్స్ మరియు బుక్ షెల్ఫ్‌లను విరాళముగా ఇచ్చారు.

ఏప్రిల్ 1 న నూతన ధ్యానమందిరాన్ని సమీప సెంటర్ల అభ్యాసీలు, సూరత్ అఎఅ మరియు గుజరాత్ జిఎఅల సమక్షములో ప్రారంభించారు. 90 మంది అభ్యాసీలు, 21 మంది చిన్నారులు ఈ ఫంక్షన్‌కి వచ్చారు. సో॥ అనిల్, జిఎఅ సో॥ రాజాభాయి, సో॥ సురేంద్రలు ఈ సందర్భంగా ప్రసంగించారు. సమీప సెంటర్ల నుండి వచ్చిన అభ్యాసీలు తమ సెంటర్ల వృద్ధికై చేస్తున్న వివిధ కార్యక్రమాల వివరాల్ని అందరితో పంచుకున్నారు. అలాగే నైతిక విలువలపై ఒక నాటకము, అభ్యాసీలు, వారి పిల్లలు పాల్గొన్న భజనలతో కూడిన కార్యక్రమాలు జరిగాయి.

### విల్లుపురము, తమిళనాడు

మాస్టర్ గారికి, విల్లుపురము ఆశ్రమ స్థలానికి సంభందించిన డాక్యుమెంట్స్ అందచేయడానికి అభ్యాసీలు కొందరు మనపాక్కం వచ్చారు. ముందుగా కేవలము 9 మంది అభ్యాసీలు మాత్రమే మాస్టర్‌ని కలవవలసి ఉండగా; హృదయపూర్వకమైన ప్రేమతో నిరీక్షిస్తున్న మిగతా అభ్యాసీలకు కూడా మాస్టర్ గారిని కలవడానికి అనుమతి లభించింది. మాస్టర్ విల్లుపురము సందర్శిస్తానని మాట ఇచ్చి, అక్కడ ఒక రాత్రి ఉండవచ్చునా అని అడిగారు. మాస్టర్ పిల్లలతో కూడా మాట్లాడారు. అభ్యాసీలను ఆశ్రమ పనులను ప్రారంభించమన్నారు. మాస్టర్ ను కలసిన తరవాత తాము ఆశీస్సులు అందుకున్నామనే అమితానందంతో అభ్యాసీలు ఉప్పొంగిపోయారు.





## జోనల్ ఆశ్రమము, బెంగళూరు



బెంగళూరు, జోనల్ ఆశ్రమములో నూతన ధ్యానమందిరము పూర్తయింది. 19 ఫిబ్రవరి 2012న మాస్టర్‌గారు, పరమపూజ్య బాబూజీ మహరాజ్ గారికి ఈ ధ్యానమందిరాన్ని అంకితము చేశారు. ఈ ధ్యానమందిరము 80 X 120 అడుగుల విస్తీర్ణములో 2000 మంది కూర్చోవడానికి సదుపాయముగా ఉంది. పచ్చదనానికి మరియు అక్కడి వాతావరణానికి అనుకూలముగా ఈ హాల్‌ని మూడు ప్రక్కలా మూసివేయకుండా నిర్మించారు.

ఈ సందర్భముగా 26 ఫిబ్రవరి 2012 న ఫుల్ డే కార్యక్రమాన్ని నిర్వహించి, ఉ॥ 9 గం. కు మరియు సా॥ 4 గ. కు సత్సంగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో బెంగళూరు మరియు సమీప సెంటర్ల నుండి 1,353 మంది అభ్యాసీలు, 125 మంది చిన్నారులు పాల్గొన్నారు. ఆ రోజు సో॥ A. P. దొరై , సో॥ ప్రసన్న, సో॥ నాగరాజ, సో॥ వెంకటాద్రి "గురువు గమ్యము" అనే అంశం దిశగా అభ్యాసీలు ఆకర్షితులై, తమకు తాముగా ఆత్మావలోకనం చేసుకునే విధంగా ప్రసంగించారు. కొత్తగా నియమించిన ఒ.ఐ.ఆ టీమ్‌కి ఈ అనుభవము కూడా గొప్పనైన ఒక కొత్త దృష్టికోణాన్ని వ్యక్తపరచింది.

## ఫుల్ డే కార్యక్రమాలు

### భిల్వారా, రాజస్థాన్ ( 4 మార్చి 2012)

మిషన్ లో సాధన చేస్తున్న వారు, ఈ మధ్య కాలంలో సాధన మొదలుపెట్టిన వారు మిషన్‌లో చేరడానికి కారణాలైన మనశ్శాంతి, దైనందిన జీవితంలోని సమస్యలు, సత్యశోధన మరియు భగవత్ సాక్షాత్కారము వంటి అంశాలను చర్చించారు. తర్వాత సాధనలోను, అభ్యాసీల నడుమ వచ్చే సమస్యలను చర్చించారు.

మాస్టర్‌గారి సాన్నిధ్యాన్ని అనుభూతి చెందడం అలాసే ఆయన సహాయం వలననే ఈ సమస్యలను అధిగమించగలిగామని చాలామంది తెలియజేశారు. మాస్టర్ గారి షరతులేని ప్రేమ, ఆయన సహకారాలు అభ్యాసి ఈ అధ్యాత్మిక పధంలో ముందుకు సాగడానికి ప్రేరణ కలిగిస్తున్నాయని చెప్పవచ్చును. అభ్యాసీలు తమ సమస్యలను అధిగమించడమే కాకుండా, ఆయన పట్ల వారికున్న ప్రేమ మరింత దృఢతరం అవ్వడానికి తద్వారా అత్యున్నతలక్ష్యానికి చేరడానికి ఈ కార్యక్రమము సహాయపడుతుందని అందరూ ఆశించారు.

### విరుధ్ నగర్ ఆశ్రమము, తమిళనాడు



మార్చి 18న విరుధ్ నగర్ మరియు సబ్ సెంటర్ల నుండి 52 మంది అభ్యాసీలు "STRENGTH OF WILL POWER", "AWAKEN NOW" అనే అంశాలపై గ్రూప్ డిస్కషన్స్ నిర్వహించారు. చర్చలో భాగంగా "గురువు గమ్యము" పుస్తకములోని మాస్టర్‌గారి కొటేషన్స్‌ని వివరించారు. తరవాత క్లీనింగ్ మరియు గార్డెనింగ్ పనులలో అందరూ వాలంటరీ వర్క్ చేశారు. అభ్యాసీలు ఈ ఫుల్ డే కార్యక్రమాన్ని తమ ప్రియతమ మాస్టర్ స్మరణలో గడపడానికి తమకిచ్చిన అద్భుతమైన అవకాశముగా భావించారు.



### తిరూర్ ఆశ్రమము, కేరళ ( 25 మార్చి 2012)

తిరూర్ ఆశ్రమానికి మూడు పక్కలా సహజసిద్ధమైన నది, విశాలమైన అరేబియా సముద్రము ఒక బహుమతిగా ఉన్నాయి. ఆశ్రమం తిరూర్ రైల్వే స్టేషన్ నుండి 14 కి॥ మీ॥ దూరములో ఉంది. ఏప్రిల్ 4, 2009 లో ఆశ్రమము ప్రారంభించబడినప్పటినుండి ఇక్కడ ప్రతి ఆదివారము ఫుల్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

25 మార్చిన భారీ స్థాయిలో ఫుల్ డే కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. సమీప సెంటర్లైన పొన్నాని, మంజేరి, వల్లంచేరి నుండి 200 మంది అభ్యాసీలు మరియు పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము ఉ॥ 7:30 కి ప్రారంభమై మూడు 'ఓ'లు అలాసే కుటుంబ జీవితములో సహజ మార్గము అనే అంశాలపై ప్రసంగాలు జరిగాయి. ఇవి ఎంతో ఉపయుక్తమైనవేకాక, ఎందరో వీటిని తమ దైనందిన జీవితములో అనుసరించి తద్వారా కలిగే మార్పులను తెలుసుకోవాలని తీర్మానించుకున్నారు. మధ్యాహ్నము యూత్ మీటింగ్ జరిగినది. ప్రతీ నెలా వివిధ ఆశ్రమాలలో ఈ సమావేశాలను నిర్వహించాలని అందరూ నిర్ణయించారు.

చిల్డ్రన్ సెంటర్‌లో పిల్లలందరూ ఆన్‌స్పాట్ స్కిట్ ప్రొగ్రామ్‌లో పాల్గొన్నారు. విలువలతో కూడిన విద్యకు సంభందించిన కథలను పిల్లలకు చెప్పారు. పిల్లలను గ్రూపులుగా విభజించి, ఆ కథలను నాటకాలుగా చేయించారు. పిల్లలు ఎంతో ఉత్సాహముగా ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సాయంత్రము సత్సంగముతో ముగించడమైనది.

# వర్క్‌షాప్స్ మరియు సెమినార్స్

## ముంబయ్ అభ్యాసీలకు సెమినార్

చెన్నై, ఫిబ్రవరి 26 – మార్చి 3, 2012



ఫిబ్రవరి 26 న ధ్యానమందిరంలో సత్సంగాన్ని, వివాహాలను జరిపిన మాస్టర్ ను చూసి ముంబయ్ నుండి వచ్చిన దాదాపు 500 మంది అభ్యాసీలు ఎంతో ఆనందించారు. సో॥ కమలేష్ పటేల్ మాస్టర్‌ని బౌతికముగా అనుసరించడము కాకుండా హృదయముతో అనుసరించడము అనే అంశముపై మాట్లాడారు.

సోదరతత్వము మరియు హృదయవాణి అనే అంశాలపై సో॥ అల్బెర్టో మరియు సోదరి లలితా శ్రీనివాసన్ ప్రసంగాలు, ముఖాముఖి చర్చలు నిర్వహించారు. సాధనపై సో॥ రాజ్‌గోపాల్, మిషన్‌లో సేవ, సోదర భావన, నిరంతర స్మరణల పై సో॥ సోమ్ కుమార్ ప్రశ్నోత్తరాలను నిర్వహించారు.

29 సాయంత్రం మాస్టర్ తన కాటేజ్‌లో దాదాపు 50 మంది అభ్యాసీలను కలిశారు. మార్చి 1న ఆయన అభ్యాసీలందరితో గడిపారు. ఆ సంధర్బంగా మాస్టర్, అభ్యాసీ జీవితములో సమయపాలన ప్రాముఖ్యతను గురించి, సాధన పట్ల గంభీరమైన అవగాహనతో వీలైనపుడల్లా ధ్యానం చేయవలసినదంటూ స్పష్టతగా మాట్లాడారు.

చివరగా అభ్యాసీలు ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రదర్శించారు. సాధనకు మరింతగా అంకితమయ్యి చివరకు ఆయన మనం ఎలా తయారవ్వాలని కోరుకున్నారో అలా తయారవ్వడానికి ఈ సెమినార్ ఒక ఉత్ప్రేరకంగా పనిచేసింది అని చెప్పవచ్చును.

## ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

శ్రీ . ఐ . పురం ఆశ్రమం, న్యూఢిల్లీ మార్చి 23–25, 2012



స్పిరిచ్యువల్ ట్రైనింగ్ డెలివరి (SPD) బృందానికి నాయకత్వం వహించిన సో॥ సంతోష్ శ్రీనివాసన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఒక దానిని నిర్వహించారు. కొన్ని వర్క్‌షాప్‌ల నిర్వహణ తరువాత మిషన్ కార్యనిర్వాహకులతో చర్చించి SPD టీమ్ వారు అభ్యాసీ శిక్షణ అతి ముఖ్యమైనదిగా గుర్తించి, వారు "సాధనకు ఆధారము" (Grounding in the practice)" అనే మొదటి శిక్షణా పద్ధతిని రూపొందించారు. వారి వారి సెంటర్ల అభ్యాసీలకు శిక్షణ నిచ్చే ఫెసిలిటేటర్లుగా, వివిధ జోన్ల లోని డెలిగేట్స్ కు శిక్షణ నిచ్చే విధంగా ఈ వర్క్‌షాప్‌ని రూపొందించారు.

ఉత్తర భారత దేశములోని 9–12, 8వ జోన్‌ల నుండి వచ్చిన 63 మంది డెలిగేట్స్ ఇందులో పాల్గొన్నారు. మార్చ్ 24 తేదీనాటికి ఢిల్లీలో ఉన్న సోదరులు కమలేష్ పటేల్ డెలిగేట్స్‌ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనడము ద్వారా తామెంతో లబ్దిని పొందామని చాలా మంది డెలిగేట్స్ తెలిపారు.

## ప్రిసెప్టర్స్ సెమినార్

వడుగపట్టి ఆశ్రమము, తమిళనాడు



16,17 మార్చి తమిళనాడు నార్త్ జోన్‌లోని 63 మంది ప్రిసెప్టర్లకు తిరుచ్చిలోని వడుగపట్టి ఆశ్రమములో రెండు రోజుల సెమినార్ జరిగినది. జి ఎ అ సో॥ ప్రకాష్, "అందరికీ ఆద్యాత్మికత" అనే అంశముపై ప్రసంగించారు.

2017 సంవత్సరానికల్లా ఈ జోన్‌లోని ప్రతి ఆద్యాత్మిక ఔత్సాహికుడు సహజ మార్గాన్ని గురించి కనీసం ఒక్కసారైనా విని ఉండాలనేది ఈ కార్యక్రమము యొక్క ముఖ్యోద్దేశము.

అభ్యాసీలు ఈ విషయముపై మెదడుకు పదును కలిగించే చర్చలు జరిపారు. పాల్గొన్నవారిని చిన్న చిన్న గ్రూపులు గా విడిపోయి, ఈ అంశంపై చిన్న చిన్న నాటకాలను రూపొందించి ప్రదర్శించవలసినదిగా వారిని కోరడమైనది. ఈ రూపకాలు ఎంతో హాస్యాస్పదమైనవిగా మరియు ఆలోచింపచేసేవిగా ఉన్నాయి. ఇక్కడ వచ్చిన సలహాలను ఐడియాలుగా , యాక్షన్‌ప్లాన్స్‌గా క్రోడీకరించారు.

రెండవరోజున ప్రిసెప్టర్లు తంజావూర్ ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ ప్రసంగించారు. సో॥ గ. ప్రకాష్ టీమ్ వర్క్, లక్ష్యముపై దృష్టి కేంద్రీకరించడము అనే అంశాల ఆవశ్యకతలను మరల తెలిపారు.

## మిషన్ సాహిత్యముపై వర్క్‌షాప్

### కర్ణాటక

షిమోగా మరియు హన్‌సూర్‌లలో బెంగుళూరు సెంటర్‌కి చెందిన పబ్లికేషన్ వాలంటీర్లు, అభ్యాసీలు మిషన్ సాహిత్యాన్ని చదవడానికి ఉత్సాహపరిచేలా ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఫిబ్రవరి 12 న షిమోగాలో నిర్వహించిన ఈ కార్యకమంలో షిమోగా, బద్రావతి, న్యామ్టి మరియు మంగళూరు సెంటర్ల నుండి 35 మంది వచ్చిన అభ్యాసీలు పాల్గొన్నారు. 25 మార్చిన హన్‌సూర్‌లోని శాస్త్రి స్కూల్ ఆడిటోరియములో హన్‌సూర్, పెరియపట్న సెంటర్ల నుండి 30 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. మిషన్ పుస్తకాన్ని చదివి దానిలో మాస్టర్ చెప్పిన కథను దేనినైనా ఎంపిక చేసుకోమని ఈ రెండు సెంటర్ల అభ్యాసీలకు ముందుగా చెప్పడం జరిగింది. మనమందరం సాధనలో భాగంగా మిషన్ సాహిత్యాన్ని ప్రతీ రోజూ ఒక ధ్యేయంగా అత్యంత శ్రద్ధగా తప్పక చదవాలనే ప్రాధాన్యతను స్పష్టపరచారు.

అభ్యాసీలను గ్రూపులుగా విభజించి, వారు ఎంచుకున్న కథలను చదివి, వాటి యొక్క విలువలను చర్చించి, అవి మన దైనందిన జీవితములో ఆచరించగలమా లేదా, వీటిని ఆచరించడానికి వచ్చే సమస్యలు మరియు వాటిని ఎలా అధిగమించాలి అనే అంశాలపై చర్చించారు.

తరువాత మాస్టర్ చెప్పిన కథల వీడియోలను ప్రదర్శన జరిగింది. అభ్యాసీలందరూ ఈ వర్క్‌షాప్‌లో ఉత్సాహంగా పాల్గొని ఎంతో లబ్ధిని పొందారు. ఈ సంధర్భంగా మిషన్ పుస్తకాల అమ్మకపు ఏర్పాట్లు కూడా ఇక్కడ చేశారు.

## చిల్డ్రన్స్ స్పోర్ట్స్ డే

### BMA, మనపాక్కమ్, చెన్నై

ఏప్రిల్ 1, 2012 న బాబూజీ మెమోరియల్ ఆశ్రమములో పిల్లలకు స్పోర్ట్స్ డే నిర్వహించారు. ఇందులో 160 మంది పిల్లలు పాల్గొన్నారు, వివిధ ఆటలను వయస్సుల వారీగా మూడు గ్రూపులుగా, అంటే 6–8, 8–10, 10–12 సం॥ విభజించారు. ఉ॥ 10 గం. నుండి మధ్యాహ్నము 1 గం॥ వరకు లెమన్ & స్పూన్, కప్పుల్ రేస్, ఫ్రాగ్ జంపింగ్, లక్కీ కార్నర్ వంటి వివిధ ఆటలు నిర్వహించారు. పిల్లలు ఎంతో ఉత్సాహముతో అన్ని ఆటలలో పాల్గొని ఆనందించారు. ఈ ప్రోగ్రామ్‌ని పిల్లలు, వాలంటీర్లు ప్రార్థనతో ప్రారంభించారు. తరువాత విజేతలకు బహుమతులు ప్రధానము చేశారు.



## వాలంటీర్స్ వర్క్‌షాప్

### వేలూరు, తమిళనాడు



25–26 ఫిబ్రవరిన వాలంటీర్స్‌కి వర్క్‌షాప్ నిర్వహించగా, వేలూరు చుట్టు పక్కల ప్రాంతాల నుండి సుమారు 40 మంది అభ్యాసీలు దీనిలో పాల్గొన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో వాలంటీర్లను వారి సాధన, టీమ్ వర్క్, ఆచరణాత్మకముగా హృదయాన్ని అనుసంధానించడము యొక్క ప్రాముఖ్యత, అనే అంశాలపై ప్రేరణ కలిగించడం పై తమ దృష్టి కేంద్రీకరించారు. 4 అంశాలను చర్చించడానికి ఎంపిక చేయడం జరిగింది. శ్రద్ధగా వినడము యొక్క ప్రాముఖ్యతను స్పష్టీకరిస్తూ, అందుకు అవసరమయ్యే విషయాలకు సంభందించిన మార్గదర్శక సూత్రాలను కూడా వారికి అందచేశారు. ఈ కార్యక్రమం జరుగుతున్నంత సేపు అక్కడి వాతావరణము దివ్యత్వముతో నిండి ఉంది.

## గాదరింగ్

### సవాయి మాధోపూర్

3 మార్చిన సవాయి మాధోపూర్ అభ్యాసీలందరూ సహజ మార్గ సాధన మరియు క్విజ్ పోటి కు సమావేశమయ్యారు. సో॥ అయోధ్య ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, జైపూర్ సెంటర్ నుండి వచ్చిన సో॥ సందీప్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అభ్యాసీలను రెండు గ్రూపులుగా విభజించి, సహజ మార్గ సాధనను బాగా అవగాహన చేసుకున్న విభాగానికి పాయింట్లు ఇచ్చారు. అందరినీ కలిసికట్టుగా చేసిన ఈ కార్యక్రమంలో ని క్విజ్ అంశాలను మాస్టర్ గారి ప్రసంగాల నుండి తీసుకోవడమైనది. ఈ కార్యక్రమం నుండి స్థానిక అభ్యాసీలు హోమ్ గాదరింగ్స్‌ని జరపడానికి ప్రేరణను పొందారు.

## ఆధ్యాత్మికతా , వైద్య చికిత్స

### కస్సర్‌గోడ్ , కేరళ – 11 మార్చి 2012

బేలా, కస్సర్‌గోడ్‌లో 11 మార్చిన "ఆధ్యాత్మికత – వైద్య చికిత్స" పై జరిగిన సెమినార్ లో క్యాలికట్ నుండి కసర్‌గోడ్ ప్రాంతాలకు చెందిన 14 మంది డాక్టర్లు పాల్గొన్నారు. వైద్య వృత్తి లో ఉన్నవారికి వైద్య విద్యలో ఆధ్యాత్మికత యొక్క ప్రాముఖ్యతను తెలపడానికి ఈ సెమినార్ నిర్వహించారు. ప్రస్తుత కాలంలో డాక్టర్లు కేవలం వ్యాధిని దృష్టిలో ఉంచుకొని మాత్రమే చికిత్స చేస్తూ రోగి గురించి ఆలోచించడము లేదు. డాక్టర్ తన సంపాదన గురించి ఆలోచిస్తుంటే, రోగి తన ఖర్చు గురించి ఆలోచిస్తున్నాడు. డాక్టర్ తలుచుకొంటే, రోగి ప్రవృత్తిలో అనుకూలమైన మార్పు తీసుకు వచ్చి వారిని ఆధ్యాత్మికతకు పరిచయము చెయ్యగలరు.

# వ్యాసరచన కార్యక్రమ సర్టిఫికేట్ల వితరణ

భారత దేశమంతటా ఉన్న అన్ని కేంద్రాల్లోనూ, 2011 వార్షిక వ్యాస రచన కార్యక్రమంలో పాల్గొన్నవారందరినీ, వివిధ స్థాయిల్లో బహుమతులు గెలుచుకున్నవారందరినీ అభినందించడం జరిగింది. 2012 ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కేంద్రాలు – ఉత్తర కర్ణాటకలోని బెళ్ళారి, గుల్బర్గా, హుబ్లీ, బీదర్, తమిళనాడులోని ట్యూటికోరిన్, తిరుచెందూర్, కోవిల్‌పట్టి, ఊటీ, తిరుప్పూరు, గుజరాత్ లోని భుజ్, మెహసానా, వడోదరా. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, వీరందరినీ ఆహ్వానించడం జరిగింది. వివిధ కేటగిరీల్లో బహుమతులు గెలుచుకున్నవారికి బహుమతి ప్రదానం జరిగింది. మిషన్ కార్యకలాపాల పట్ల, ఈ వ్యాస రచనా కార్యక్రమం వెనుక ఉన్న ఆదర్శాల గురించిన ప్రసంగాలు, వారిలో అవగాహన కలిగించడం కోసం నిర్వహించడం జరిగింది. ఆసక్తి గలవారికి మిషన్ సాహిత్యాన్ని లభ్యమయ్యే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది.


బెళ్ళారి, కర్ణాటక


హుబ్లీ, కర్ణాటక


తిరుప్పూర్, తమిళనాడు



ట్యూటికోరిన్, తమిళనాడు


కోవిల్‌పట్టి, తమిళనాడు



బీదర్, కర్ణాటక



వడోదర, గుజరాత్


భుజ్, కర్ణాటక


ఊటీ, తమిళనాడు



మెహసాన, గుజరాత్


గుల్బర్గా, కర్ణాటక


రాంచి, ఝార్ఖండ్

# కాంతి కేంద్రాలు

## విజయవాడ ఆశ్రమము, ఆంధ్రప్రదేశ్



**మే 25, 1967 ద్యానమందిర ప్రారంభోత్సవ సంధర్భంగా బాబూజీ మహారాజ్ ఇచ్చిన సందేశం**

మన పూర్వీకులు కుటుంబముతో, ఇతరులతో ప్రాపంచిక బంధాల్ని త్యజించి, సంసార జీవితానికి దూరముగా అడవులలో ముక్తి మార్గాన్ని అన్వేషించారు. ఇక్కడ మనము అడవుల్లోని అటువంటి ప్రయోజనకరమైన వాతావరణాన్ని సహజమార్గపద్దతిలో మన చుట్టూ మన ఇంట్లోనే సృష్టించుకోడానికి ప్రయత్నిస్తున్నాము.

భారతదేశములోని కొన్ని పురాతనమైన సెంటర్లలో విజయవాడ ఒకటి. గత ఐదు దశాబ్దాలుగా ఇది ఈ ప్రాంతము వారికి ప్రధాన ఆద్యాత్మిక కేంద్రముగా ఉంది. 1959లో బాబూజీ మహరాజ్ ఈ పట్టణాన్ని సందర్శించినప్పుడు ఇది ఉనికిలోకి వచ్చింది. అప్పట్లో కేవలం అరడజను మంది అభ్యాసీలు మాత్రమే అక్కడ ఉన్నారు . బాబూజీగారు మరలా 1953 లో ఇక్కడకు వచ్చి మూడు రోజులు గడిపి సత్సంగాలను నిర్వహించారు. మే 25, 1967 న డా॥ V. పార్థసారధి గారి ఇంటి మొదటి అంతస్తులో ద్యానమందిరాన్ని వారు ప్రారంభించారు. ఒకసారి తుఫాను వచ్చిన సందర్భములో కూడా బాబూజీ గారు విజయవాడలో ఉన్నారు.

మే 16, 1972 న పట్టణం మద్యలో 1672.26 చ.మీ. స్థలాన్ని సో॥ సుంకర వెంకటప్పయ్య విరాళముగా ఇచ్చారు. ఈ ఆశ్రమము ప్రధాన రహదారిలో బస్‌స్టాండ్ మరియు రైల్వే స్టేషన్ కు 4 కి. మీ. దూరములో ఉంది. మార్చి 18, 1987 లో 420 చ.మీ. స్థలములో ద్యానమందిరము, కార్యాలయము, డార్మిటరీ అలాగే మాస్టర్ కాటేజీ నిర్మాణానికి మాస్టర్ గారు పునాదిరాయి వేశారు. జూలై 24, 1995 న అలహాబాద్‌కి చెందిన డా॥ చంద్రికా ప్రసాద్ దీనిని ప్రారంభించారు. ఆ సంధర్భంగా రాష్ట్రం లోని అనేక ప్రాంతాల నుండి అభ్యాసీలు ఇక్కడకు వచ్చి మాస్టర్‌గారి ఆశీస్సులను అందుకున్నారు.



2005లో ద్యానమందిరం కోసం మొదటి అంతస్థును బలమైన కారిడార్లతో నిర్మించారు. తరువాత సహజమార్గ స్పిరిట్యూవాలిటీ ఫౌండేషన్ కొరకు ద్యానమందిరం వెనుక భాగాన 284 చ. మీ. విశాలమైన భవంతిని కొనడం జరిగింది. అన్ని సదుపాయాలతో ఉండేలా వంటగది, గ్రంథాలయాల్ని నిర్మించాలని ప్రతిపాదించారు.




SMSF భవంతిలో అవసరమైన ప్రధాన వైద్య సదుపాయాలు ఉన్న మెడికల్ సెంటర్‌లో ఉన్న డాక్టర్ల సేవలు ప్రతి ఆదివారము అభ్యాసీలకు అలానే స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటాయి . అవసరమైన వారికి మందులను ఉచితముగా అందజేస్తారు.



ఆదివారము, బుధవారము సాయంత్రము సత్సంగ్‌లతో పాటు, ప్రతిరోజూ ఉదయము సత్సంగ్ కూడా ఇక్కడ జరుగుతుంటుంది. దాదాపు 250 మంది అభ్యాసీలు ఆదివారాలు జరిగే సత్సంగ్‌కి హాజరవుతుంటారు. ఈ సెంటర్లో తరచుగా ఒపెన్ హౌస్ లు, అభ్యాసీ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ అలాగే VBSE కార్యక్రమాలు జరుగుతుంటాయి. ప్రతి ఆదివారము ఆద్యాత్మికాన్వేషకులకు వెల్‌కమ్ డెస్క్, ఇంకా కొత్త అభ్యాసీలకు వారి వారి సందేహాలను తీర్చే సమావేశాలు ఉంటాయి. ఆశ్రమ ప్రాంగణములో నిర్మాణాలను విస్తరించే పథకాలకు సెంటర్‌వారు ప్రణాళికలను సిద్ధం చేశారు.



మిషన్ ఆద్యాత్మిక ఆశయాల్ని ఉన్నతముగా ఉంచుతూ, ఈ సెంటర్ మాస్టర్ గారి సందేశాన్ని జిల్లా అంతటా విస్తరింపచేస్తోంది.

**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**
© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.